క్లుప్తంగా

వీల్‌చైర్ అందజేత



మరికల్: కొండాపూర్ గ్రామానికి చెందిన దివ్యాంగుడు హరిజన్ ఎల్లప్పకు వీఆర్ ఫౌండేషన్ సభ్యులు బుధవారం వీల్‌చైర్ అందజేశారు. తాము ఎల్లప్ప గురించి వివరాలు తెలుసుకోగా కొందరు వ్యక్తులు దాదాపు రూ. పది లక్షల వరకు అప్పుగా తీసుకొని మోసం చేశారని తెలిపారు. న్యాయం చేయాలని ఆరు నెలల నుంచి మరికల్ పోలీసులతో మొరపెట్టుకున్నాడని వారు స్పందించ లేదని ఆరోపించారు. తప్పనిసరి పరిస్థితిలో తమ బంధువుల ఇంట్లో, మతిస్థిమితం లేని కుమార్తెతో పాటు ఉంటూ బిక్షాటన చేస్తున్నాడని తెలిసి విస్తుపోయామన్నారు. అతడికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ప్రవీణ్‌కుమార్, ఎంపీటీసీ సునీత, ఆంజనేయులు, సతీష్‌కుమార్ పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలు విస్తరించాలి



మరికల్: రెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను విస్తరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్న సందర్భంగా మాట్లాడారు. అధ్యక్షుడిగా నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా సాయిరెడ్డి, రామేశ్వర్‌రెడ్డి, బహ్మానందరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా నర్సిరెడ్డి, వెంకట్‌రెడ్డి, కోశాధికారిగా సోమిరెడ్డి, సహాయ కార్యదర్శులుగా భూనేడ్ వెంకట్‌రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డిలతో పాటు మరికొందరిని ఎన్నుకున్నట్లు వివరించారు. సురేందర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామకృష్ణారెడ్డి, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలలో ఇఫ్తార్



మక్తల్: మండలంలోని చిట్యాలలో ముస్లింలకు పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. పండ్లు పంపిణీ చేశారు. కుల మతాలకు అతీతంగా గ్రామంలో అందరూ కలిసి మెలిసి స్నేహపూర్వకంగా మెలగాలని కోరారు.

కేంద్ర పథకాలపై ఇంటింటి ప్రచారం

అమరచింత: ఏప్రిల్ 6 నుంచి పల్లెపల్లెకు, ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామని బీజేపీ జిల్లా ఇన్‌చార్జ్ బోసుపల్లి ప్రతాప్ తెలిపారు. ఆత్మకూర్ పట్టణంలో బుధవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 6 నుంచి 12 వరకు రాష్ట్ర ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తెలియపరుస్తూ బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రం నిధులను వినియోగించుకుంటూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు. దేశం కోసం దీక్షతో పనిచేస్తున్న నరేంద్రమోదీ నాయకత్వాన్ని మరోమారు బలపర్చాల్సిన అవసరం ఉందన్నారు.

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

చిన్నచింతకుంట: మండలంలోని బండ్రపల్లి సమీపంలో వెలసిన వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. మూడు రోజులపాటు పాటు నిర్వహించే ఉత్సవాలలో రెండో రోజు బుధవారం స్వామివారికి అష్టోత్తర కలశపూజ, గీతాయజ్ఞ, బ్రహ్మయజ్ఞం, అభిషేకం చేశారు. ఉత్సవాలకు చిన్నచింతకుంట, దేవరకద్ర మండలాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. స్వామి వారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

వేతనాలు చెల్లించాలి

దేవరకద్ర రూరల్: ఉపాధి హామీ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసి కూలీలకు వేతనాలు వారం రోజుల్లోనే అందజేయలని ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి సాంబశివుడు డిమాండ్ చేశారు. బుధవారం కొకుంట్లలో ఉపాధి పనులు చేస్తున్న వారితో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కోతను విధించడం తగదని అన్నారు. కనీస వేతన చట్టంను అమలు చేసి కూలీలకు ప్రతి రోజు రూ.600 చెల్లించాలని కోరారు. అలాగే పనిచేసే చోట కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

జగ్జీవన్‌రాం సేవలు మరువలేనివి

సాక్షి నెట్‌వర్క్ : జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పార్టీ కార్యాలయాల్లో బుధవారం బాబు జగ్జీవన్ రాం జయంతి ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల అధికారులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. జిల్లా కేంద్రంలో కలెక్టరేట్, ఎస్పీ, డీఈఓ, ఆర్టీసీ, మున్సిపల్, తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయాలతో పాటు ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ తదితర చోట్ల వేడుకలు నిర్వహించారు.

మక్తల్‌లో బుధవారం బాబు జగ్జీవన్‌రాం జయంతి ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. అదేవిధంగా ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి నివాసంలో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో మండల బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, కౌన్సిలర్ రాములు, సర్పంచ్ లక్ష్మి పాల్గొన్నారు.

కోస్గిలో మున్సిపల్ చైర్ పర్సన్ మ్యాకల శిరీష, ఎమ్మార్పీఎస్ తాలుకా అధ్యక్షుడు రాములు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రామకృష్ణ, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు మ్యాకల నర్సిములు, పలు సంఘాల నాయకులు, కమిషనర్ పూర్ణచందర్ రావు, మేనేజర్ శంకర్ నాయక్, కౌన్సిలర్లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో నివాళి అర్పిస్తున్న డీఈఓ, తదితరులు

మాగనూర్‌లో ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, కొత్తపల్లి సర్పంచ్ తిమ్మప్ప, మందిపల్లి సర్పంచ్ వెంకటమ్మ, సింగిల్ విండో చైర్మన్ వెంకట్‌రెడ్డి, కిషోర్, నాగేష్, ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఊట్కూరులో సర్పంచ్ సూర్యప్రకాష్‌రెడ్డి, నాయకులు దశరథ్, దుర్గంశ్రీనివాస్, కొండన్‌గోపాల్, లింగం, నారాయణ, నర్సింగప్ప, పాల్గొన్నారు.

ధన్వాడలో ఎంపీటీసీ ఉమేష్, నాయకులు సురేందర్, రాంచంద్రయ్య, శ్రీనివాసులు, నారాయణ, మల్లయ్య, కాశయ్య, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో నాయకులు జడల బాలరాజు, శంకర్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

నర్వలో ఎంపీపీ జయరాములుశెట్టి, ఎంపీడీఓ రమేష్‌కుమార్, వైస్ ఎంపీపీ వీణావతి, సర్పంచ్ పెద్దింటి సంధ్య, ఆయా పార్టీల నాయకులు చెన్నయ్యసాగర్, వెంకటేశ్వర్‌రావు, శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు.

దామరగిద్దలో నర్సప్ప, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, శరణప్ప, బసంత్‌రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



నివాళి అర్పిస్తున్న నారాయణపేట ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, ఎస్పీ వెంకటేశ్వర్లు



జిల్లా కేంద్రంలో పీఆర్‌టీయూ నాయకుల ఆధర్వంలో



మక్తల్‌లో నివాళులర్పిస్తున్న నాయకులు



కొత్తపల్లిలో..



ధన్వాడలో..



కోస్గిలో..



ఊట్కూరులో..



దామరగిద్దలో..



పేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో..

ఆలయానికి సామగ్రి వితరణ

కృష్ణా: మండలంలోని గుడెబల్లూర్ వేంకటేశ్వర స్వామి ఉత్సవాల సందర్భంగా బుధవారం గ్రామానికి చెందిన కొందరు ఆలయానికి అవసరమయ్యే సామగ్రి వితరణ చేశారు. మాజీ ఎంపీటీసీ ప్రకాష్ శెట్టి శఠగోపం, చిత్రకళాకారుడు చిదానంద్ రథంపై పెట్టే కలశం, ఫోటోగ్రాఫర్ నింగప్ప డిజిటల్ బోర్డు ఆలయ అర్చకులకు అందించారు. అదేవిధంగా గొడుగులు ఇతర సామగ్రిని కూడా భక్తులు అందించినట్లు అర్చకులు తెలిపారు. అంతకుముందు ఉత్సవ విగ్రహాలను కృష్ణానదికి తీసుకెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం



మరికల్: పల్లెగడ్డలో కట్టికొండ ఆశన్న జ్ఞాపకార్థంగా బుధవారం వారి కుటుంబ సభ్యులు అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఐదేళ్లుగా ఏటా కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. కార్యక్రమంలో రాములు, లక్ష్మన్న, నాగరాజ్, పాల్గొన్నారు.

చలివేంద్రం ఏర్పాటు



చలివేంద్రం ప్రారంభిస్తున్న సర్పంచ్

మరికల్: యువక మండలి ఆధ్వర్యంలో బుధవారం మరికల్ గ్రంథాలయం ఆవరణలో సర్పంచ్ గోవర్ధన్ చలివేంద్రం ప్రారంభించారు. అంతకు ముందు స్వామి వివేకానంద విగ్రహానికి పూజలు చేశారు. యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, ఎంపీటీసీ గోపాల్, సుధాకర్‌గౌడ్, రాజేష్, మల్లయ్య, మల్లికార్జున్, నారాయణ, సాయితేజ, శేఖర్, సూర్యప్రకాష్‌లు పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అప్రమత్తత అవసరం



అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ రాములు

ఊట్కూరు: సైబర్ నేరాలు రోజురోజుకు పెరుగుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్‌ఐ రాములు అన్నారు. ఊట్కూరులో బుధవారం సైబర్‌నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సెల్‌ఫోన్‌లకు వచ్చే ఆకర్షణీయమైన మోసపూరిత ప్రకటనలు చూసి ప్రజలు మోసపోవద్దన్నారు. వ్యక్తిగత వివరాలు ఇవ్వరాదన్నారు. కార్యక్రమం కుర్వ ఆశప్ప, ఏఎస్‌ఐ అబ్జల్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



వర్కూర్‌లోని స్వామివారి ఆలయం

మాగనూర్: మండల పరిధిలోని వర్కూర్‌లో హనుమాన్ జయంతిని పురస్కరించుకుని అభయ ఆంజనేయస్వామి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. స్వామికి వారికి ఈ సందర్భంగా ప్రత్యేకపూజలు చేశారు. అదేవిధంగా గురువారం ఉదయం 5:30 గంటలకు ప్రభోత్సవం, ఉదయం 10 గంటలకు శ్రీనివాస కల్యాణ మహోత్సవం, మధ్యాహ్నం జ్యోతులు ఉంటాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. శుక్రవారం తెల్లవారు జామున స్వామి వారి రథోత్సవం, సాయంత్రం పాల ఉట్ల మహోత్సవం నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ఆవిర్భావ దినోత్సవం

నర్వ: బీజేపీ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహిస్తున్నామని పార్టీ మండల అధ్యక్షుడు ఎం. రవీందర్‌రెడ్డి అన్నారు. గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే కార్యక్రమంలో పార్టీ మండల బాధ్యులు, సీనియర్ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కంటి వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న సిబ్బంది

మక్తల్: పట్టణంలో బుధవారం మక్తల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి నేతృత్వంలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరంలో 70 మందికి పరీక్షలు చేశారు. వారిలో 35 మందిని కంటి ఆపరేషన్ కోసం మహబూబ్‌నగర్ రాంరెడ్డి కంటి ఆస్పత్రికి పంపించారు. కార్యక్రమంలో డివిచారీ, జోన్ చైర్మన్ రమేష్‌రావు, అంబదాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్రకు సర్వం సిద్ధం





వేడుకలకు సిద్ధమైన జిల్లాకేంద్రం

నారాయణపేట టౌన్ : పట్టణ విశ్వహిందూ పరిషత్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి పురస్కరించుకొని గురువారం జిల్లా కేంద్రంలోని బారంబావి శివాలయం రాంలీల మైదానం నుంచి సాయంత్రం 4 గంటలకు వీర హనుమాన్ శోభాయత్ర ప్రారంభించనున్నారు. గొడుగు గేరి ఆంజనేయ దేవాలయం వరకు శోభాయాత్ర ఉంటుందని పట్టణ వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ నాయకులు తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అనంతరం నిర్వహించే సభలో ముఖ్యవక్తగా రాధా మనోహర్‌దాస్‌జీ పాల్గొని ప్రసంగిస్తారని పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా కేంద్రంలోని లైన్‌వాడ యువజన సంఘం, ఆధ్వర్యంలో, వివిధ కాలనీలలో ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేపట్టనున్నట్లు నాయకులు, ఆలయ కమిటీల సభ్యులు తెలిపారు. అధిక సంఖ్యలో హాజరై వేడుకలను జయప్రదం చేయాలని కోరారు.

నేడు హనుమాన్ విజయోత్సవ ర్యాలీ

మక్తల్: హనుమాన్ జయంతి సందర్భంగా గురువారం మక్తల్ పట్టణంలో విజయోత్సవ ర్యాలీ నిర్వహించనున్నామని జిల్లా వీహెచ్‌పీ కార్యదర్శి భీంరెడ్డి అన్నారు. భక్తులు ర్యాలీ అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

'బలగం' నటుడికి సన్మానం



నర్వ: ఇటీవల తెలంగాణ నేపథ్యంలో విజయం సాధించిన బలగం సినిమాలో పాత్రదారుడు ఐలయ్య (జయరామ్) మండలంలోని రాయికోడ్‌కు తన వ్యక్తిగత పనులపై బుధవారం వచ్చాడు. దీంతో గ్రామస్తులు ఆయనను, మరో నటుడు వీరయ్య చౌదరిని మాజీ జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి నివాసంలో కలిసి శాలువాలతో సత్కరించారు. బలగం సినిమా గురించి ముచ్చటించారు. కార్యక్రమంలో విండో డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, శ్రీనివాసులు, ఖాజా, మైనోద్దీన్ పాల్గొన్నారు.

చింతలరాయస్వామి ఉత్సవాలు



చింతలరాయస్వామి పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

నారాయణపేట రూరల్ : మండలంలోని సింగారం గ్రామంలో స్వయంభుగా వెలిసిన చింతలరాయ స్వామి జాతర బుధవారం ఘనంగా ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, కుంభాభిషేకం నిర్వహించారు. భక్తులకు సర్వదర్శనం కల్పించి అన్నదానం చేశారు. అంతకు ముందు గ్రామ పురవీధుల గుండా స్వామివారి పల్లకీసేవా కనుల పండువగా చేపట్టారు. సాయంత్రం స్వామివారి ప్రభోత్సవం వైభవంగా జరిగింది. ఓ భక్తుడు ఆలయానికి ఎలక్ట్రికల్ డ్రమ్ బెల్ బహూకరించారు. కార్యక్రమంలో నర్సింహారెడ్డి, సిద్దప్ప, భాస్కర్, నాగిరెడ్డి, బాల్‌రెడ్డి, సిద్రామప్ప, సాయిరెడ్డి, గోపాల్‌రెడ్డి, అనంత్‌రామ్, సుధాకర్‌రెడ్డి, హన్మంతు, భజనామండలి సభ్యులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. అదేవిధంగా జాజాపూర్‌లో జట్టి హనుమాన్ జాతర ఉత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ధ్వజారోహణం నిర్వహించి స్వామివారికి సింధూర తిలక అభిషేకం చేశారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేపట్టారు.

'ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టు'

దేవరకద్ర: మోదీ విధానాలు ప్రజాస్వామ వ్యవస్థకు గొడ్డలిపెట్టు లాంటివని సీపీఐ జిల్లా కార్యదర్శి బాలకిషన్ ఆరోపించారు. బుధవారం స్థానిక మార్కెట్ యార్డులో నిర్వహించిన సీపీఐ విస్తృత స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో బీజేపీ ప్రభుత్వ అధికారంలోకి వచ్చాకా దేశ సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్య విలువలు ప్రమాదంలో పడ్డాయని అన్నారు. రాజ్యాంగ మూల సూత్రాలను విధ్వంసం చేస్తు సంఘ్ పరివారహక ఎజెండా, మనుధర్మ పాలసీని పాలన రాజకీయ రంగాల్లో బలవంతంగా చొప్పిస్తున్నారని అన్నారు. ప్రజల మధ్య తీవ్ర మత విద్వేశాలను రెచ్చగొడుతూ పాలన సాగిస్తున్నారని తెలిపారు. లాభాల బాటలో పయనిస్తున్న ప్రభుత్వ రంగ సంస్థలను పనిగట్టుకుని నిర్వీర్యం చేస్తు ప్రైవేట్ పరం చేస్తున్నారన్నారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగుల ఉసురు తీస్తున్నారని విమర్శించారు

బండి సంజయ్ అరెస్టుపై భగ్గుమన్న బీజేపీ



కోస్గిలో నిరసన తెలుపుతున్న బీజేపీ నాయకులు

సాక్షి నెట్‌వర్క్ : రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ అరెస్టుపై ఆ పార్టీ శ్రేణులు భగ్గుమన్నాయి. అరెస్టుకు నిరసనగా మక్తల్‌లో బుధవారం నాయకులు రాస్తారోకో చేశారు.కౌన్సిలర్ చీరాల సత్యనారాయణ, ఎంపీటీసీ బాల్‌రాంరెడ్డి, చంద్రశేఖర్, కర్నిస్వామి తదితరులు పాల్గొన్నారు. సంజయ్ అరెస్టు సరికాదని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ కొండయ్య అన్నారు. బుధవారం విలేకర్లతో మాట్లాడారు.

ఎంపీ బండి సంజయ్ అరెస్టు అప్రజాస్వామికమని బీజేపీ నియోజకవర్గ కో కన్వీనర్ రాము అన్నారు. కోస్గిలో బుధవారం స్థానిక శివాజీ చౌరస్తాలో పాలమూర్–తాండూర్ ప్రధాన రహదారిపై నిరసన తెలిపి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. నాయకులు గందె వెంకటయ్య, నారాయణ, శ్రీకాంత్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

నర్వలో బండి సంజయ్ అరెస్టుపై ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. నాయకులు కుర్వ సత్యం, అయ్యన్న, సర్పంచ్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడలో నిర్వహించిన రాస్తారోకోలో బీజేపీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్, జిల్లా ఉపాధ్యక్షుడు మల్లయ్య, రాష్ట్ర నాయకులు, రామచంద్రయ్య, ఎంపీటీసీ ఉమేష్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో నియంత పాలన సాగుతోందని బీజేపీ మాగనూన్ మండల నాయకులు అన్నారు. సంజయ్ అరెస్టుకు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని నాయకులు కనకరాజు అన్నారు. త్వరలోనే ప్రజలు బీఆర్‌ఎస్‌కు చరమగీతం పాడుతారని అన్నారు.

సంజయ్ అరెస్టుకు నిరసనగా ఊట్కూర్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు భరత్, మండల అధ్యక్షుడు రమేష్, దళితమోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్ గోపాల్, ఎంపీటీసీ హనుమంతు, లక్ష్మిపల్లి సర్పంచ్ భాస్కర్, కుర్వ సంఘం జిల్లా నాయకులు పాల్గొన్నారు.

మరికల్‌లో సంజయ్ అరెస్టును నిరసిస్తూ జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. రాష్ట్ర నాయకులు గోవర్ధన్‌గౌడ్, కొండయ్య, వేణు, నరేష్, వెంకటేష్, మల్లేష్, నర్సిరెడ్డి, జానకిరామ్, ఓంప్రకాశ్ పాల్గొన్నారు.

మద్దూరులో, భూనేడ్‌లలో బండి సంజయ్ అరెస్టుపై నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఆయా కార్యక్రమాల్లో మండలాల పార్టీ అధ్యక్షులు శంకర్, సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్దలో పార్టీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. నాయకులు, గోపాల్‌రావ్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నర్వలో..



మక్తల్‌లో..



ధన్వాడలో..

కనుల పండువగా ప్రభోత్సవం

మక్తల్: మండలంలోని జక్లేర్‌లో ఆంజనేయస్వామి ఆలయంలో బుధవారం ప్రభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయం ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. సాయంత్రం 7 గంటలకు స్వామి వారి విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకువచ్చి, పూజాకార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రభోత్సవం చేపట్టారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాస చారీ, సర్పంచ్ నర్సిములు, ఎంపీటీసీ పారిజాత, ఉపసర్పంచ్ సంగీత, గ్రామపెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు



ప్రభోత్సవంలో పాల్గొన్న భక్తులు